RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -82 పేజీలు - 04 వెల - 04/- శనివారం 4 ఏప్రిల్ 2026



# ఉమ్మడి పౌరస్మృతితో చొరబాటు దారులకు చెక్

**వారు ఇక్కడ నాలుగేసి పెళ్లిళ్లు చేసుకోకుండా అడ్డుకట్ట**

**అసోం ఎన్నికల ప్రచారంలో అమిత్ షా**

**గువాహటి,ఏప్రిల్ 03, ఆంధ్ర ప్రగతి**

చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసుకోకుండా ఉమ్మడి పౌరస్మృతి తో అడ్డుకునే వీలుంటుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. అస్సాంలోని గోల్‌పాడాలో శు క్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్‌షా మాట్లాడుతూ, తిరిగి తాము అధికారంలోకి వస్తే అక్రమ చొరబాట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. గిరిజనాభివృద్ధికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ సమగ్ర మ్యాప్ సిద్ధం చేశారని అమిత్‌షా తెలిపారు. దీనిని ముందుకు తీసుకువెళ్లి, సమర్ధవంతంగా మిగతా 2లో.

# విదేశీ మందులపై 100 శాతం సుంకం..

**ట్రంప్ కీలక ఆదేశాలు-భారత కంపెనీలపై దీర్ఘకాలిక ప్రభావం?**

**దేశీయ భద్రత, సరఫరా వ్యవస్థ సమస్యలే ఈ నిర్ణయానికి కారణమన్న వైట్‌హౌస్**

**ప్రస్తుతానికి జెనరిక్, బయోసిమిలర్ ఔషధాలకు మినహాయింపు**

**ఏప్రిల్ 03, ఆంధ్ర ప్రగతి**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫార్మా రంగంపై సంచలన నిర్ణయం తీసుకున్నారు. దేశీయ భద్రత, సరఫరా వ్యవస్థలో ఎదురవుతున్న సమస్యలను కారణంగా చూపుతూ.. విదేశాల నుంచి దిగుమతి అయ్యే కొన్ని పేటెంట్ ఔషధాలపై 100 శాతం వరకు సుంకాలు విధిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేశారు. అమెరికాలోనే మందుల తయారీని ప్రోత్సహించడమే ఈ నిర్ణయం మిగతా 2లో.





# తిరుగులేని శక్తి ఐఎన్ఎస్ తారాగిరి

**నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం**

**అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' జలప్రవేశం**

**విశాఖలో ప్రారంభించిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**



**విశాఖపట్నం,ఏప్రిల్ 03, ఆంధ్ర ప్రగతి**

భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' శుక్రవారం జలప్రవేశం చేసింది. విశాఖ నేవల్ డాక్ యార్డులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా దీన్ని కమిషన్ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్, నౌకాదళ అధిపతి దినేశ్ కె.త్రిపాఠి, మిగతా 2లో.

# వైసీపీది నాశనం మాది శాసనం



**సిఆర్‌డిఏ గుర్తించిన ప్రాంతమంతా రాజధానే**

**2028 నాటికి ప్రధాన పనులు కొలిక్కి**

**వైసిపివి కుట్రలు, కుతంత్రాలు**

**మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబునాయుడు**

**అమరావతి ఏప్రిల్ 03, ఆంధ్ర ప్రగతి**

పార్లమెంటు ఆమోదించిన ఈ చట్ట సవరణకు రాష్ట్రపతి ఆమోదం తెలిపిన తరువాత అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సిఆర్‌డిఎ) గుర్తించిన ప్రాంతమంతా రాజధాని కిందే వస్తుందన్నారు. పార్లమెంటులో అమరావతి బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో సిఎం ఉండవల్లిలోని తన నివాసంలో శు క్రవారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర విభజన అనంతరం జరిగిన పరిణామాలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాజధాని ఏర్పాటు, మూడు రాజధానుల బిల్లు, అమరావతి రైతుల ఉద్యమం వంటి వాటిని వివరించారు. భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన



తొలి రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందన్నారు. అందుకే చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందన్నారు. మిగతా 2లో.

# మరింత చమురు కావాలా...

**మేం సరఫరా చేస్తాం!**

**: భారత్‌కు రష్యా ఓపెన్ ఆఫర్**



**ఏప్రిల్ 03, ఆంధ్ర ప్రగతి**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా అంతర్జాతీయ ఇంధన మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్న వేళ, భారత్‌కు రష్యా కీలకమైన ప్రతిపాదన చేసింది. దేశీయ అవసరాల కోసం క్రూడ్ ఆయిల్, ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్ జీ) సరఫరాను మరింత పెంచేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది. భారత పర్యటనలో ఉన్న రష్యా మొదటి ఉప ప్రధాని డెనిస్ మంటురోవ్ ఈ మేరకు హామీ ఇచ్చారు. మిగతా 2లో.



# మాపై వివక్ష చూపారు

**: ఉపరాష్ట్రపతికి వైసీపీ ఎంపీల ఫిర్యాదు**

**అమరావతికి చట్టబద్ధత బిల్లును ఆమోదించిన పార్లమెంట్**

**రాజ్యసభలో తమకు 5 నిమిషాల సమయం మాత్రమే ఇచ్చారన్న వైసీపీ ఎంపీలు**


**అమరావతి రైతులకు జరిగే న్యాయంపై బిల్లులో స్పష్టత లేదని విమర్శ**

**అమరావతి ఏప్రిల్ 03, ఆంధ్ర ప్రగతి**

రాజధాని అమరావతి బిల్లుపై పార్లమెంట్‌లో జరిగిన చర్చలో తమకు సరైన ప్రాతినిధ్యం కల్పించలేదని వైసీపీ ఎంపీలు ఆరోపించారు. రాజ్యసభలో తమ పార్టీకి ఏడుగురు ఎంపీలు ఉన్నప్పటికీ, కేవలం 5 నిమిషాలు మాత్రమే సమయం ఇచ్చారని వారు ఉపరాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లారు. మిగతా 2లో.

# అత్యంత అందంగా భూమి..

**అద్భుతమైన ఫొటో విడుదల చేసిన నాసా** 2లో.



# 2047 నాటికి తెలంగాణ టెక్స్‌టైల్ రాజధాని

**టెక్స్‌టైల్ రంగంలో పెట్టుబడిదారులకు పూర్తి సహకారం అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డిహామీ**

**తెలంగాణలో తయారైన వస్త్రాలను ప్రపంచమంతా ధరించేలా చేస్తామన్న రేవంత్**

**సినిమా పరిశ్రమ అవసరాలను స్థానికంగా తీర్చేలా ప్రోత్సాహం**

**నాణ్యమైన పత్తి, మానవ వనరులు రాష్ట్రానికి ప్రధాన బలమని వెల్లడి**



# నేటి నుంచి రబీ ధాన్యం కొనుగోళ్లు

**రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,917 కొనుగోలు కేంద్రాలు**

**వెల్లడించిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల**

**కాకినాడఏప్రిల్ 03, ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు శుభవార్త చెప్పింది.. నేటి నుంచి రబీ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కానున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలు తెలియజేశారు.. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,917 కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు పక్రియను సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు మిగతా 2లో.



# మాపై వివక్ష చూపారు

**మొదటిపేజీ తరువాయి**

అదే సమయంలో కేవలం ఇద్దరు ఎంపీలు ఉన్న తెలుగుదేశం పార్టీకి మాత్రం 20 నిమిషాల సమయం కేటాయించడాన్ని వారు తప్పుబట్టారు. తాము అమరావతికి వ్యతిరేకం కాదని, కానీ తమపై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని వైసీపీ ఎంపీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బిల్లులో రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు జరిగే న్యాయంపై ఎటువంటి స్పష్టత లేదని వారు పేర్కొన్నారు. గుంటూరు – మచిలీపట్నం కారిడార్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయాలని జగన్ కోరిన విషయాన్ని వారు ఉపరాష్ట్రపతికి వివరించారు. చట్టసభల్లో తమ గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని, సంఖ్యాబలం ఉన్న పార్టీలకు తగిన సమయం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. రాజధాని విషయంలో తాము సూచించిన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

# నేటి నుంచి రబీ ధాన్యం కొనుగోళ్లు

**మొదటిపేజీ తరువాయి**

.ఇక, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేస్తామని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు. రైతులు తమ పంటకు సరైన ధర పొందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ధాన్యం నిల్వ మరియు రవాణా విషయంలో కూడా ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేసింది. మొత్తం 5.40 కోట్ల గోతాలను సిద్ధం చేసినట్లు, గోతాల కొరత రాకుండా మిల్లర్లతో ఇప్పటికే చర్చలు జరిపినట్లు తెలిపారు. అలాగే ధాన్యం రవాణా కోసం 17,200 లారీలను జీపీఎస్ సదుపాయంతో సిద్ధం చేసినట్లు వెల్లడించారు. మొత్తంగా, ఈసారి రబీ ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా, వేగంగా జరిగేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు ..

----------

# మరింత చమురు కావాలా...

## మేం సరఫరా చేస్తాం!: భారత్‌కు రష్యా ఓపెన్ ఆఫర్

**మొదటిపేజీ తరువాయి**

ఏప్రిల్ 2న ఢిల్లీలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లతో మంటురోవ్ సమావేశమయ్యారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీతో కూడా భేటీ అయ్యారు. ఈ చర్చల్లో ఇంధన రంగంలో ద్వైపాక్షిక సహకారం ప్రధాన అంశంగా నిలిచింది. "భారత మార్కెట్‌కు స్థిరంగా చమురు, ఎల్ఎన్‌జీ సరఫరాను పెంచే సత్తా తమ కంపెనీలకు ఉంది" అని మంటురోవ్ స్పష్టం చేసినట్లు రష్యా అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసింది.

పశ్చిమాసియా సంక్షోభం తీవ్రమవడంతో, ప్రపంచంలోని 20 శాతం ఇంధన రవాణాకు కీలకమైన హార్మూజ్ జలసంధి మీదుగా సరఫరాలకు ఆటంకాలు ఏర్పడ్డాయి. దీంతో అంతర్జాతీయంగా చమురు, గ్యాస్ ధరలు పెరిగాయి. ఈ నేపథ్యంలో రష్యా ప్రతిపాదనకు ప్రాధాన్యత ఏర్పడింది.

ఇటీవలి గణాంకాల ప్రకారం, జనవరి 2026లో రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులు 19.3 శాతానికి తగ్గాయి. అయితే, ఫిబ్రవరి చివరి నుంచి పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మొదలైన తర్వాత భారత్ మళ్లీ రష్యా నుంచి కొనుగోళ్లను పెంచుతోంది. ఇంధనంతో పాటు వాణిజ్యం, పెట్టుబడులు, ఎరువులు, కనెక్టివిటీ వంటి ఇతర రంగాల్లోనూ సహకారాన్ని విస్తరించడంపై ఈ సమావేశాల్లో చర్చించారు. గతేడాది భారత్‌కు ఎరువుల సరఫరా 40 శాతం పెంచామని, భవిష్యత్తులోనూ అన్ని విధాలా సహకరిస్తామని మంటురోవ్ తెలిపారు. రష్యా తాజా ప్రతిపాదన భారత్ ఇంధన భద్రతకు భరోసా ఇవ్వడంతో పాటు, ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు.

# ఉమ్మడి పౌరస్మృతితో చొరబాటు దారులకు చెక్

**మొదటిపేజీ తరువాయి**

అమలు చేయాలంటే బీజేపీకే ప్రజలు ఓటు వేయాలని కోరారు. మోదీ నాయకత్వంలో తొలిసారి గిరిజన మహిళ దేశ అధ్యక్షురాలు అయిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడూ ఆదివాసీ మహిళలను రాష్ట్రపతి చేయలేదని, మోదీ వచ్చాక పరిస్థితి మారిందని, ద్రౌపది ముర్ము దేశానికి తొలి పౌరురాలు అయ్యారని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో యూసీసీని బలవంతంగా రుద్దుతున్నారంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు. యూసీసీ నుంచి ఆదివాసీ ప్రాంతాలను మినహాయిస్తామని చెప్పారు. పొరుగున్న ఉన్న మేఘాలయాలో చొరబాటుదారులు ఇటీవల గరో హిల్స్ అటానమస్ జిల్లా కౌన్సిల్‌లో గిరిజన మహిళలను పెళ్లాడి రాజకీయ పలుకుబడిని సంపాదించే ప్రయత్నం చేశారని, ఇది ఉద్రిక్తతలకు దారితీసిందని అమిత్‌షా చెప్పారు. అస్సాంలో తమకు మరో ఐదేళ్లు అధికారం ఇస్తే యూజీసీని అమలు చేయడంతో పాటు చొరబాటుదారుల నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అస్సాంలో శాంతిని బీజేపీ పునరుద్ధరించిందని, కాంగ్రెస్ తిరిగి వచ్చినా, కొన్ని సీట్లలో నెగ్గినా కూడా తిరిగి రాష్ట్రంలో అస్థిరత నెలకొంటుందని హెచ్చరించారు. అస్సాం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# 2047 నాటికి తెలంగాణ టెక్స్‌టైల్ రాజధాని

## : సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ ఏప్రిల్ 03, ఆంధ్ర ప్రగతి**

2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాకు టెక్స్‌టైల్ రాజధానిగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఏషియన్ టెక్స్‌టైల్ కాన్ఫరెన్స్ 2026లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో తయారైన వస్త్రాలను ప్రపంచంలోని ప్రతి దేశంలో ప్రజలు ధరించేలా చేయాలన్నదే తన ఆశయమని అన్నారు.

టెక్స్‌టైల్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని సీఎం భరోసా ఇచ్చారు. పెట్టుబడిదారులకు అవసరమైన భూమి, విద్యుత్, నీరు, రాయితీలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, అనుమతులు కూడా వేగంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. "మీకు విజన్ ఉంటే, మీకు సరైన భాగస్వాములం మేమే. కలిసికట్టుగా ప్రపంచాన్ని మార్చగల టెక్స్‌టైల్ వ్యవస్థను నిర్మిద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ వస్త్రాలకు ఘనమైన చరిత్ర ఉందని, పోచంపల్లి ఇక్కత్, గద్వాల చీరల నుంచి వరంగల్ దర్రీల వరకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని సీఎం గుర్తుచేశారు. దేశంలోనే అత్యధికంగా నాణ్యమైన పత్తిని ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉందని తెలిపారు. వరంగల్‌లో ప్రపంచ స్థాయి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ అందుబాటులో ఉందని వివరించారు.

హైదరాబాద్ ఫిల్మ్ ప్రొడక్షన్‌కు హబ్‌గా మారుతోందని, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలు ఇక్కడ స్టూడియోలు ఏర్పాటు చేస్తున్నాయని సీఎం అన్నారు. బాలీవుడ్‌తో పాటు ఇప్పుడు హాలీవుడ్ కూడా హైదరాబాద్ వైపు చూస్తోందని, సినిమా పరిశ్రమ ఫ్యాషన్ అవసరాలను స్థానికంగానే తీర్చేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో గ్రీన్ టెక్స్‌టైల్ హబ్‌లను అభివృద్ధి చేస్తామని, యువతకు, ముఖ్యంగా మహిళలకు నైపుణ్య శిక్షణ ఇస్తామని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# విదేశీ మందులపై 100 శాతం

**మొదటిపేజీ తరువాయి**

వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. ఈ పరిణామం ప్రపంచ ఫార్మా మార్కెట్‌తో పాటు, భారత కంపెనీల భవిష్యత్తుపైనా ఆందోళన కలిగిస్తోంది.

**కొత్త ఆదేశాలు ఏం చెబుతున్నాయి?**

ట్రంప్ జారీ చేసిన ఆదేశాల ప్రకారం విదేశాల నుంచి దిగుమతి అయ్యే పేటెంట్ లేదా బ్రాండెడ్ ఔషధాలపై 100 శాతం వరకు టారిఫ్‌లు వర్తిస్తాయి. అయితే, అమెరికా ప్రభుత్వంతో "మోస్ట్ ఫేవర్డ్ నేషన్" ధరల ఒప్పందం కుదుర్చుకుని, అమెరికాలో తయారీ యూనిట్లను నిర్మిస్తున్న కంపెనీలకు సుంకాల నుంచి పూర్తి మినహాయింపు లభిస్తుంది. ధరల ఒప్పందం చేసుకోకపోయినా, అమెరికాలో తయారీ ప్రాజెక్టులు చేపడుతున్న కంపెనీలకు 20 శాతం సుంకం విధిస్తారు. నాలుగేళ్లలో ఈ సుంకం 100 శాతానికి పెరుగుతుంది. ఒప్పందాలు చేసుకోని పెద్ద కంపెనీలకు 120 రోజులు, ఇతర కంపెనీలకు 180 రోజుల గడువు ఇచ్చారు. ఈ లోపు ఒప్పందాలు చేసుకోకపోతే 100 శాతం సుంకాలు అమల్లోకి వస్తాయి. ఇప్పటికే 17 ప్రముఖ ఫార్మా కంపెనీలతో ధరల ఒప్పందాలు కుదిరినట్లు, వాటిలో 13 కంపెనీలు సంతకాలు చేసినట్లు వైట్‌హౌస్ అధికారులు తెలిపారు.

ప్రస్తుతం అమెరికాలో పంపిణీ అవుతున్న పేటెంట్ ఔషధాల్లో దాదాపు 53 శాతం విదేశాల్లోనే తయారవుతున్నాయని, కేవలం 15 శాతం యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రీడియంట్స్ (ఏపీఐ) మాత్రమే దేశీయంగా ఉత్పత్తి అవుతున్నాయని ప్రభుత్వం పేర్కొంది. అంతర్జాతీయ సరఫరా వ్యవస్థలో అంతరాయాలు ఏర్పడితే, ప్రాణాలను రక్షించే మందుల కొరత ఏర్పడవచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. క్యాన్సర్, అరుదైన వ్యాధులు, ఆటో ఇమ్యూన్ సమస్యల చికిత్సలో వాడే కీలక ఔషధాల కోసం దేశీయంగానే పటిష్ఠమైన తయారీ వ్యవస్థ ఉండాలని ట్రంప్ ప్రభుత్వం వాదిస్తోంది.

**భారత్‌పై ప్రభావం ఎంత?**

ప్రస్తుతానికి ఈ ఆదేశాల వల్ల భారత ఫార్మా రంగానికి తక్షణ ముప్పు లేదు. ఎందుకంటే, జెనరిక్ మందుల తయారీలో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉంది. ట్రంప్ ఆదేశాల నుంచి జెనరిక్స్, బయోసిమిలర్స్, అత్యవసర మందులకు మినహాయింపు ఇచ్చారు. దీంతో అమెరికాకు తక్కువ ధరకే మందులను ఎగుమతి చేస్తున్న భారత కంపెనీల వ్యాపారం యథావిధిగా కొనసాగనుంది. అయితే, దీర్ఘకాలంలో దీని ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. పేటెంట్ మందులు, ఏపీఐలపై భారీ సుంకాలు విధించడం వల్ల భవిష్యత్తులో పెట్టుబడులు అమెరికాకు తరలిపోయే ప్రమాదం ఉంది. భారత్ వంటి తయారీ కేంద్రాల నుంచి కంపెనీలు తమ కార్యకలాపాలను అమెరికాకు మార్చేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది. అంతేగాక ఏడాది తర్వాత జెనరిక్ దిగుమతులపై కూడా జాతీయ భద్రత కోణంలో సమీక్ష జరుపుతామని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. ఇది అమలైతే కాంప్లెక్స్ జెనరిక్స్, స్పెషాలిటీ ఇంజెక్టబుల్స్, బయోసిమిలర్స్‌పై ప్రభావం పడుతుంది. డాక్టర్ రెడ్డీస్, సన్ ఫార్మా, బయోకాన్ వంటి భారతీయ కంపెనీలు అమెరికాలో పేటెంట్ మందులను విక్రయిస్తున్నందున, భవిష్యత్తులో ధరల ఒత్తిడిని లేదా మరిన్ని నిబంధనలను ఎదుర్కోవచ్చు.

# తిరుగులేని శక్తి ఐఎన్ఎస్ తారాగిరి

**మొదటిపేజీ తరువాయి**

ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టెల్త్ సాంకేతికతతో రూపొందించిన ఈ ఫ్రిగేట్ భారత సముద్ర సరిహద్దు రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. నీలగిరి శ్రేణి 17-ఏలో నాలుగో ప్రాజెక్టుగా ఈ యుద్ధనౌకను ముంబయిలోని మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్)లో నిర్మించారు. స్వదేశీ ఆధునిక సాంకేతికత వినియోగంలో 75 శాతానికిపైగా సూక్ష్మ,చిన్న మధ్య తరహా పారిశ్రామిక రక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థలు భాగస్వామ్యం అయినట్లు నేవీ వర్గాలు పేర్కొన్నాయి. శత్రువుల రాడార్‌లకు కనిపించకుండా పనిచేసే సామర్థ్యం ఈ వార్‌షిప్ ప్రత్యేకత. ఐఎన్ఎస్ తారాగిరిని గతేడాది నవంబరు 28న నేవీకి అప్పగించారు.



149 మీటర్ల పొడవు, 17.8 మీటర్ల వెడల్పుతో 6,670 టన్నుల బరువుండే ఐఎన్ఎస్ తారాగిరి కంబైన్డ్ డీజిల్/గ్యాస్ ఆధారిత ప్లాంటుతో సముద్ర జలాల్లో గంటకు 28 నాట్స్ వేగంతో ప్రయాణించగలదు.

ఇందులో నిశ్శబ్ద ఫిరంగులతో కూడిన ఆధునిక టెక్నాలజీ ఉంది. బరాక్-8 వంటి విమాన విధ్వంసక, 8 బ్రహ్మోస్ నౌకా విధ్వంసక క్షిపణులు ఇందులో ఉన్నాయి. యాంటీ సబ్‌మెరైన్ వార్ఫేర్ వ్యవస్థతోపాటు, శత్రువుల జాడను, ముప్పును ముందే పసిగట్టే రాడార్ వ్యవస్థ ఉంది. అరిదమన్ అనేది ఒక పదం కాదని.. ఒక శక్తి అని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభివర్ణించారు. భారత్ మూడో స్వదేశీ అణు సబ్‌మెరైన్ అరిదమన్ అని తెలిపారు. దీంతో సముద్ర ఆధారిత అణు నిరోధకశక్తి మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో పని చేస్తున్న నావెల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లెబొరేటరీ (ఎన్ఎస్‌టీఎల్)ను రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. అందులోని కావిటేషన్ టన్నెల్‌కు సైతం ఆయన శంకుస్థాపన చేశారు. 2016లో ఐఎన్ఎస్ అరిహంత్, 2024 ఆగస్టులో ఐఎన్ఎస్

అరిఘాత్‌ల సరసన తాజాగా ఐఎన్ఎస్ అరిదమన్ చేరింది. అరిదమన్ చేరికతో.. అణుశక్తితో నడిచే బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గాములను సొంతంగా నిర్మించి, నిర్వహిస్తున్న అగ్రరాజ్యాలు అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా వంటి ఎంపిక చేసిన దేశాల క్లబ్‌లో భారత్ చేరింది. ఈ జలాంతర్గాములు శుత్రువుల కంటపడకుండా నెలల తరబడి సముద్రగర్భంలో ఉంటాయి. శత్రు దేశాల నుంచి అణు దాడి జరిగితే.. సముద్రం లోపలి నుంచే దీటుగా ఇవి బదులిస్తాయి.

# వైసీపీది నాశనం మాది శాసనం

**మొదటిపేజీ తరువాయి**

పార్లమెంటులో ఒక్క వైసిపి మినహా అన్ని పార్టీలూ మద్దతు తెలిపాయని అన్నారు. చట్టబద్ధత బిల్లును వైసిపి వ్యతిరేకించిందని, దేశంలోని అన్ని పార్టీలూ ఒకవైపు ఉంటే వైసిపి మాత్రం మరోవైపు నిలిచిందని విమర్శించారు. రాజధాని నిర్మాణం ఒక్క రోజులోనే పూర్తయ్యేది కాదని, నిరంతరం జరిగే ప్రక్రియ అని అన్నారు. క్రమానుగుణంగా నిర్మాణం, అభివృద్ధి జరుగుతాయని చెప్పారు. కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలతోనే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందన్నారు. హైదరాబాద్ ఒక్కటే తెలంగాణలో గరిష్ట ఆదాయాన్ని ఆర్జించి పెడుతోందన్నారు.

మౌలిక సదుపాయాల నిర్మాణం పూర్తయితే అభివృద్ధి ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రస్తుతం రూ.56 వేల కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని, ప్రధాన పనులను 2028 నాటికి ఒక స్థాయికి తీసుకొస్తామన్నారు. పూర్తయిన పనులను 2029లో ప్రధాని మోడీతో ప్రారంభిస్తామని చెప్పారు. అమరావతితోపాటు తిరుపతి, విశాఖపట్నం ప్రాంతాలను కూడా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి నీటి భద్రత తీసుకొస్తామన్నారు. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని, దీనికి చోదకశక్తిగా రాజధాని అమరావతి నిలుస్తుందని పేర్కొన్నారు. శాశ్వత రాజధానిగా అమరావతిని పార్లమెంటు చట్టం చేస్తే దానిని కూడా మార్చేస్తామని వైసిపి నేతలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.


మూడు రాజధానులు ఫెయిలవ్వడంతో మావిగన్ అంటూ ప్లాన్ బిని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని విమర్శిం చారు. రాష్ట్ర విభజన కంటే, జరిగిన నష్టం కంటే, వైసిపి పాలనలో విధ్వంసం ఎక్కువ జరిగిందని ఆరోపించారు. రాష్ట్ర ఆదాయం వేతనాలకే సరిపోతోందని, కేంద్రం ఇస్తున్న నిధులతో అప్పులకు వడ్డీలు చెల్లించడానికే సరిపోతుందని, నిర్వహణ కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా మద్దతు ఇస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్రం కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా గ్యాస్ వంటి సమస్యలొచ్చాయని తెలిపారు. సరఫరా వ్యవస్థ దెబ్బతిని ధరలు పెరిగే అవకాశం ఉందని, ఇలాంటి సంక్షోభాలను ఎంత సమర్ధవంతంగా ఎదుర్కోగలమనేది కీలకమన్నారు. అమరావతి అజేయం, శాశ్వతం, అన్‌స్టాపబుల్ అని, దీనికి అడ్డంకి కలిగించాలని చూస్తే వారివి పగటి కలలుగానే మిగిలిపోతాయని పేర్కొన్నారు.



# అత్యంత అందంగా భూమి...

## అద్భుతమైన ఫొటో విడుదల చేసిన నాసా

**హైదరాబాద్ ఏప్రిల్ 03, ఆంధ్ర ప్రగతి**



అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా, భూమికి చెందిన ఒక అద్భుతమైన చిత్రాన్ని విడుదల చేసింది. చంద్రుడి వైపు ప్రయాణిస్తున్న ఆర్టెమిస్-2 వ్యోమగాములు, తమ ఒరియన్ క్యాప్సూల్ కిటికీ నుంచి ఈ హై-రిజల్యూషన్ ఫోటోను తీశారు. ప్రస్తుతం ఈ చిత్రం సోషల్ మీడియాలో అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ ఫోటోలో భూగోళం మొత్తం నీలి, గోధుమ రంగులతో ప్రకాశవంతంగా కనిపిస్తోంది. వాతావరణంలో ఏర్పడిన ఆకుపచ్చని అరోరా కూడా ఈ చిత్రంలో స్పష్టంగా కనువిందు చేస్తోంది. ఈ చిత్రాన్ని పంచుకుంటూ నాసా ఒక స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చింది. "చంద్రుడి వైపు మా వ్యోమగాములు ప్రయాణిస్తుంటే, మనమంతా కలిసి వారిని చూస్తున్నాం. ఈ చిత్రంలో కనిపిస్తున్నది మనందరి ఇల్లు, మన భూమి" అని నాసా తన పోస్టులో పేర్కొంది. మానవులను తిరిగి చంద్రుడిపైకి పంపేందుకు నాసా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆర్టెమిస్ కార్యక్రమంలో భాగంగా ఆర్టెమిస్-2 మిషన్ కొనసాగుతున్న విషయం తెలిసిందే.

# ఇరిగేషన్ అధికారులు తీరు మార్చుకోవాలి

**గత ప్రభుత్వంలో లాగా చేస్తామంటే కుదరదు**
**సిఈలతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి నిమ్మల రామానాయుడు**

**అమరావతి, ఏప్రిల్ 03, ఆంధ్ర ప్రగతి** గతంలో ప్రభుత్వంలో వ్యవహరించినట్లుగా కాకుండా, ఇరిగేషన్ అధికారులు తీరు మార్చు కోవాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హెచ్చరించారు . శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిఈలతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన మంత్రి నిమ్మల నియోజకవర్గాల వారీగా కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికతీత, వంటి పనులకు సంబంధించిన అంచనాల తయారీపై సమీక్ష నిర్వహించారు. ఆయా పనులకు సంబందించి మార్చి 25వ తేదీలోపు నియోజకవర్గాల వారీగా అంచనాలు రూపొందించి పంపించాలని ఆదేశించినా, ఇప్పటివరకు కొంత మంది చీఫ్ ఇంజనీర్లు సరిగా అంచనాలు సమర్పించకపోవడంతో మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, మట్టి పూడిక తీత వంటి పనులు చేయడానికి ఏప్రియల్, మే, నెలలో మాత్రమే అవకాశం ఉంటుంది. ఆతరువాత ఖరీఫ్ సీజన్ మొదలైతే పనులు చేయడానికి అవకాశం ఉండదని, గతంలో ఏప్రియల్, మే నెలలో చేయాల్సిన పనులకు జూన్ లో అనుమతులు ఇచ్చేవారని, పనులు మొదలుపెట్టిన వెంటనే కాలువలకు నీళ్ళు వదిలేవారని, దీంతో పనులు సగంలోనే వదిలేయాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ఇలా చేయడం వల్ల ఆయకట్టు చివరన ఉన్న పొలాలకు సాగు నీరందక రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుందని, ఇలా గతంలో వ్యవహరించిన తీరులో కాకుండా ముందుగానే అంచనాలు రూపొందించి, ఆర్థిక శాఖ అనుమతులు పొందితే సీజన్ మొదలయ్యేలోగా పనులు కూడా పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. కావున నియోజకవర్గాల వారీగా పనులకు సంబందించిన అంచనాలను ఆదివారం సాయంత్రం లోగా పంపాలని సిఈలను ఆదేశించారు. గడువులోగా అంచనాలను పంపని అధికారులు సోమవారం అమరావతి సచివాలయంకు వచ్చి అంచనాలు ఎందుకు పంపలేకపోయారో సంజాయిషీ ఇచ్చుకోవలసి ఉంటుందని తీవ్రంగా మంత్రి నిమ్మల రామానాయుడు హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అత్యవసర పనుల కింద నిధులు విడుదల చేసి, కాలవల్లో పూడిక తీత, తూడు, గుర్రపుడెక్క తొలగింపు వంటి పనులను చేయడం ద్వారా ఆయకట్టు రైతులకు సాగునీరందించగలిగామని తెలిపారు. గత 5ఏళ్ళ వైసిపి ప్రభుత్వ పాలనలో కనీస నిర్వహణ పనులు సైతం పట్టించుకోకపోవడంతో ఆయకట్టు చివరి ఎకరం వరకు నీరందక రైతులు ఇబ్బంది పడ్డారని, నేడు కూటమి ప్రభుత్వం ప్రతి ఎకరాకు సాగు నీరందించడమే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నామని స్పష్టం చేశారు. కావున అధికారులు నిర్లక్ష్యం వదిలి గడువులోగా ఇరిగేషన్ పనులకు సంబందించిన అంచనాలు సమర్పించి, సీజన్ మొదలయ్యేలోగా, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 4 ఏప్రిల్ 2026

# వైసీపీ నాయకులకు షేక్ వహీద్ హుస్సేన్

# స్ట్రాంగ్ వార్నింగ్..!



.. అమరావతిని నామరూపం లేకుండా చేయడానికి కుట్ర పడినారు.

. అమరావతి సృష్టికర్త, నవ్యాంధ్ర అభివృద్ధి ప్రదాత సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దురదృష్టవల్లే అమరావతి సాధ్యమైంది.

..టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ వహీద్ హుస్సేన్.




**ఆంధ్ర ప్రగతి కర్నూలు ఏప్రిల్ 03:**
అమరావతి సృష్టి కర్త, ఆంధ్ర రాష్ట్ర ఆశాజ్యోతి, తెలుగు ప్రజల గుండె చప్పుడు, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దురదృష్టవల్లే అమరావతికి పార్లమెంట్లో చట్టబద్ధత కల్పిస్తూ శాశ్వత రాజధానిగా ఆంధ్రప్రదేశ్కు లోక్సభ రాజ్యసభ చేత ఆమోదం జరిగిందని అందువల్ల సీఎం చంద్రబాబుకు మరియు మంత్రి నారా లోకేష్ కు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ వహీద్ హుస్సేన్ హృదయపూర్వక నమస్కారములతోపాటు అభినందనలు తెలిపారు.శుక్రవారం నాడు కర్నూల్ పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ వహీద్ హుస్సేన్ మాట్లాడుతూ..అమరావతిని సాధించేందుకు అహర్నిశలు కృషి చేసిన అమరావతి రైతు సోదరులకు మనఃపూర్వక నమస్కారాలు మరియు అభినందనలు తెలుపుతున్నాను అన్నారు.ఎన్నో బెదిరింపులు, దూషణలు ఎదుర్కొంటూ, వైసీపీ వారి కపట పథకాలను అడ్డుకుని, అమరావతి నిర్మాణానికి అంకితభావంతో తనవంతు కృషి చేసిన మాజీ శాసన మండలి చైర్మన్, ప్రస్తుత ప్రభుత్వ సలహాదారు జనాబ్ హాజీ అహ్మద్ షరీఫ్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.గత వైసీపీ ప్రభుత్వం అమరావతి రాజధానిని నామరూపాలు లేకుండా చేయడానికి కుట్రపూరితంగా ప్రయత్నించింది. అందులో భాగంగా మూడు రాజధానుల కుట్ర బిల్లును తెరముందుకు తీసుకువచ్చింది. శాసన మండలిలో బలవంతంగా ఆ బిల్లును ఆమోదింపజేయాలని చేసిన ప్రయత్నం విఫలమైంది.సీఎం నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, శ్రీ నారా లోకేష్ సంకల్పంతో ఈ రోజు అమరావతికి కేంద్ర స్థాయిలో చట్టబద్ధ రక్షణ లభించడం గర్వకారణం. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అంతటా సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి.

ఇలాంటి సందర్భంలో, అప్పటి శాసన మండలి చైర్మన్ మరియు ప్రస్తుత ప్రభుత్వ సలహాదారు జనాబ్ హాజీ అహ్మద్ షరీఫ్ పై అప్పటి వైసీపీకి చెందిన ఓ మంత్రి దాడి చేయడం, అలాగే కులం పేరుతో దూషించడం వంటి విషయాలు తెలిసి తీవ్రంగా మనసు కలిచివేసాయి. అధికార మదంతో, డబ్బు అహంకారంతో, 44 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి, క్రమశిక్షణతో నడిచే, దైవభక్తి కలిగిన నాయకుడు అయిన అహ్మద్ షరీఫ్ పై ఇలా దాడి చేయడం పూర్తిగా అనాగరిక చర్య. ఈ దాడిని పూర్తిగా ఖండిస్తున్నాను.ఈ ఘటనకు బాధ్యులైన వారు వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలి. అలాగే వైసీపీ పార్టీలో ఉన్న ముస్లిం నాయకులు కూడా ఈ ఘటనపై తమ వైఖరిని స్పష్టం చేస్తూ ఖండించాలి.

వైసీపీ పార్టీలో ఉన్న ముస్లిం నాయకులను నేరుగా ప్రశ్నిస్తున్నాను. మీ పార్టీ నాయకుడు, మాజీ టిటిడి చైర్మన్ కరుణాకర్ రెడ్డి ఒక ముస్లిం కుటుంబాన్ని మత మార్పిడికి ప్రోత్సహించారనే ఆరోపణలపై మీరు సమర్థిస్తారా.? లేక దీనిని ఖండిస్తారా? మత స్వేచ్ఛ ప్రతి పౌరుడికి ఉన్న రాజ్యాంగ హక్కు. అయితే ప్రలోభాలు, ఒత్తిళ్లు లేదా ప్రభావంతో మత మార్పిడులు జరగడం సమాజంలో సరైనది కాదు అని వహీద్ హుస్సేన్ స్పష్టం చేసారు. ఈ విధమైన అనాగరిక, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను తీవ్రంగా ఖండిస్తూ

అమరావతి కోసం పోరాడిన ప్రతి ఒక్కరి త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి. భవిష్యత్తులో కూడా అమరావతి అభివృద్ధి దిశగా మనమందరం ఐక్యంగా ముందుకు సాగుదాం.

## ఐఎంఏ ఆధ్వర్యంలో అమరావతి చట్టబద్ధతపై వేడుకలు

**మంత్రి ఫరూక్ కేక్ కట్ చేసి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.**

**అమరావతి రాజధానిగా చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మకం: మంత్రి ఫరూక్.**

**అమరావతి రాజధాని చట్ట బద్ధత పై హర్షం వ్యక్తం చేసిన ఐఎంఏ వైద్యులు**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03:**
ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి కి పార్లమెంటులో చట్టబద్ధత చేసిన సందర్భంగా శుక్రవారం నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్.ఎమ్.డి. ఫరూక్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు.

మంత్రి ఫరూక్ వైద్యులతో కలిసి కేక్ కట్ చేశారు.ఐఎంఏ వైద్యులు మంత్రి ఫరూక్ ను సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ కు అమరావతి రాజధానిగా పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడంతోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అనుకూలమైన ప్రదేశంలో అమరావతి మహా నగరాన్ని నిర్మించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూనుకోవడం ఆయన దార్శనికతకు నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. ఐఎంఏ వైద్యులు అమరావతి రాజధాని విషయంలో మద్దతు పలుకుతూ హర్షం వ్యక్తం చేయడం అభినందనీయమన్నారు.

ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, బిజెపి నాయకులు డాక్టర్ ఇంటి ఆదినారాయణ, శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ సునీత మాట్లాడుతూ ఏప్రిల్ 2 వ తేదీ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన చారిత్రాత్మక రోజుగా కలకాలం నిలిచిపోతుందని, ఆ దిశలో కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సహకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యామంత్రి నారా లోకేష్ లకు,పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడానికి సహకరించిన ప్రధాని నరేంద్ర మోడీకి, పార్లమెంటులో మద్దతు తెలిపిన రాజకీయ పక్షాలన్నిటికీ వైద్యుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐఎంఏ వైద్యులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ ఇంటి ఆదినారాయణ, డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహమ్మద్ రఫీ, డాక్టర్ పనిల్ కుమార్, మహిళా వైద్య విభాగం ప్రతినిధులు డాక్టర్ సునీత, డాక్టర్ హరిత, డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ లలిత, డాక్టర్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తులు, తెలియని వ్యక్తులతో డిజిటల్ లావాదేవీలు చేయవద్దు.

**ఏటీఎంల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**

**జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్.**



**ఆంధ్ర ప్రగతి కర్నూలు క్రైమ్ ఏప్రిల్ 03:**
అపరిచిత వ్యక్తులు, తెలియని వ్యక్తులతో డిజిటల్ లావాదేవీలు చేయవద్దని , ఏటీఎం కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలని కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ జిల్లా ప్రజలకు శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. అపరిచిత వ్యక్తులతో ఎటిఎంల వద్ద లావాదేవీలు చేయకూడదన్నారు.

అత్యవసరం ఉందని ఎవరైనా మీకు డబ్బులు ఇస్తాం , మాకు ఫోన్ పే లేదా గుగూల్ పే చేయండి. లేదా మేము ఫోన్ పే లేదా గుగూల్ పే చేస్తాం. మాకు డబ్బులు ఇవ్వండి అంటే అపరిచిత వ్యక్తులను నమ్మద్దన్నారు. ఎక్కడైనా వాళ్ళు దొంగపని చేసి ఉన్నట్లయితే మీ యొక్క బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేయబడతాయన్నారు. కావున ప్రజలందరూ ఎటిఎంల ద్వారా లేదా బ్యాంకుల ద్వారానే నేరుగా వెళ్ళి లావా దేవీలు జరుపుకోవాలన్నారు. అపరిచితులను నమ్మవద్దన్నారు. తెలియని వ్యక్తులకు ఎటిఎం నుండి డబ్బులు డ్రా చేసి ఇవ్వమని అడగవద్దన్నారు. ఎటిఎం కార్డులు మార్చి అపరిచిత వ్యక్తులు డబ్బులు కొట్టేస్తారన్నారు.

**ప్రజలు తప్పక పాటించాల్సిన జాగ్రత్తలు:**
ఏటీఎం కేంద్రాల వద్ద అపరిచితుల సహాయం తీసుకోవద్దు. తెలియని వ్యక్తులతో డిజిటల్ లావాదేవీలు చేయవద్దు. పని చేయని ఎటిఎం ల వద్ద "అత్యవసరం" ఉందంటూ నమ్మించే వ్యక్తులను నమ్మవద్దు.మీ బ్యాంక్ వివరాలు, ఓటిపిలు ఎవరికీ ఇవ్వొద్దు. అనుమానాస్పద వ్యక్తుల పై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.

**సైబర్ మోసం జరిగితే వెంటనే:**
1930 సైబర్ క్రైమ్ హెల్ప్లైన్కు కాల్ చేయండి.
www.cybercrime.gov.in` లో ఫిర్యాదు నమోదు చేయండి


ఒక గంటలోపు ఫిర్యాదు చేస్తే డబ్బు తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

కర్నూలు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఇలాంటి మోసాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

## పలు పోలీసు స్టేషన్ల పరిధిలలో దొంగతనాలకు పాల్పడిన ముద్దాయి అరెస్ట్

**15 లక్షల విలువచేసే బంగారు వెండి నాగాలతో పాటు నగదు స్వాదినం. ..నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ ఏప్రిల్ 03:**
షేక్ బాబావలి, తండ్రి షేక్ కరీముల్లా, వయస్సు 25 సం లు, వైయస్సార్ నగర్, ఇంటి నెంబర్ 25-450-2దీ-109, నంద్యాల మండలం, నంద్యాల జిల్లా.

**రికవరీ చేసిన సొత్తు వివరాలు**
98 గ్రాముల బంగారు నగలను, 400 గ్రాముల వెండి వస్తువులను మరియు 54,500/-నగదు, మొత్తం విలువ సుమారు 15 లక్షలు స్వాదినం చేసుకోవడం జరిగింది. 2025 వ సంవత్సరము నుండి ఇప్పటి వరకు నంద్యాల జిల్లాలోని పలు పోలీసు స్టేషన్ల పరిధిలలో అనగా నంద్యాల తాలూకా ,బండిఆత్మకూరు,రేవనూరు,సంజామల,గడివేముల,బేతంచర్ల,అవుకు మొదలగు పోలీసు స్టేషన్ ల పరీదులలో దొంగతనాలకు పాల్పడుతూన్న నేరస్తుల గురుంచి నిఘా ఉంచాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి కుమారి ఎం. జావళి ఆల్ఫోన్స్ ఆద్వర్యంలో నంద్యాల తాలూకా ఇన్స్పెక్టర్ ఆర్.ఈశ్వరయ్య, సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి.సురేష్ కుమార్ నిఘా ఉంచడం జరిగింది. ఈ దినం అనగా 03.04.2026 వ తేదీ వె నందమూరి నగర్ రోడ్, నాగులకట్ట దగ్గర వున్న టీ జంక్షను వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి నంబర్ ప్లేట్ లేని పల్సర్ మోటార్ సైకల్ వస్తు పోలీసు వారిని చూసి మోటార్ సైకల్ ను తిప్పుకొని పారిపోవుటకు ప్రయత్నించగా అతనిని పట్టుకొని విచారించడం జరిగింది.

ఇతడు జల్సాలకు అలవాటుపడి పలు పోలీసు స్టేషన్ ల పరీదులలో దొంగతనాలు చేస్తూ తప్పించుకొని తిరుగుతు ఉండేవాడు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్, మరియు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి కుమారి ఎం. జావళి ఆల్ఫోన్స్ నిందితుని అరెస్ట్ లో కీలక పాత్ర పోషిశీచిన నంద్యాల తాలూకా ఇన్స్పెక్టర్ ఆర్.ఈశ్వరయ్య, సీసీఎస్ ఇన్స్పెక్టర్ పి.సురేష్ కుమార్ ,నంద్యాల తాలూకా పిఎస్ సిబ్బంది, పి సి ఎస్ బి.రవికుమార్, ఎం.గంగాధర్ మరియు సిసిఎస్ సిబ్బంది హెచ్సీలు, ఇబ్రహిం, పిసీలు మలిక్ బాష, వెంకటేశ్వర్లు, మద్దిలేటి, గంగారం మరియు కృష్ణమ నాయుడు లను ప్రత్యేకముగా అభినందించడమైనది.

## చలివేంద్రం ప్రారంభించిన... కర్నూల్ డిఎస్పి జె .బాబు ప్రసాద్.




**ఆంధ్ర ప్రగతి కర్నూలు క్రైమ్ ఏప్రిల్ 03:**కర్నూలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ దగ్గర ప్రజల కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం కర్నూల్ డిఎస్పి శ్రీ జె. బాబు ప్రసాద్ ప్రారంభించారు.కర్నూల్ డిఎస్పి మాట్లాడుతూ...కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వేసవికాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రజలు, వాహనదారులకు చల్లని త్రాగునీరు పొందేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.ప్రజల సేవలో భాగంగా ట్రాఫిక్ పోలీసులు ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపడుతున్నారని, వేసవి కాలంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## మన ఊరుమన జెండా కమిటీ నియామకం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03:**
నంద్యాల జిల్లాలో "మన ఊరుమన జెండా" కార్యక్రమాన్ని బలోపేతం చేసేందుకు నంద్యాల జిల్లా స్థాయి కమిటీని నియమించినట్లు జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మదు తెలిపారు. పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయికి విస్తరించేందుకు ఈ కమిటీ కీలకంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.జిల్లా కన్వీనర్‌గా పసుపల రవీంద్ర కుమార్ (9701160346) ను నియమించగా, కో-కన్వీనర్‌లుగా పీ. నాగ మోహన్ రెడ్డి (9985415998), ఏ. శంకర్ గౌడ్ (9160429690), బి. శరత్ చంద్ర కుమార్ (9440994545)లను నియమించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు అభిరుచి మధు మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రతి గ్రామంలో జాతీయ పతాకం పట్ల గౌరవం పెంపొందించడం, యువతను జాతీయ భావాలతో ముందుకు తీసుకురావడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నియమితులైన నాయకులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

## ప్రశిక్షణలో నంద్యాలజిల్లా నంబర్ వన్.

### నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 3:**
రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన మండల ప్రశిక్షణ కార్యక్రమాల్లో నంద్యాల జిల్లా 36కి 36 మండలాల్లో 100 శాతం పూర్తి చేసి రాష్ట్రంలో నంబర్ వన్‌గా నిలిచింది. జిల్లాలోని అన్ని మండలాల్లో సమయపాలనతో ప్రశిక్షణ కార్యక్రమాలు పూర్తి కావడం ప్రత్యేకంగా నిలిచింది.ఈ సందర్భంగా నంద్యాల బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రశిక్షణ కమిటీ, జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, వక్తల సమిష్టి కృషి వల్లే ఈ ఘనత సాధ్యమైందని తెలిపారు. ముందస్తు ప్రణాళికతో, క్రమబద్ధంగా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా లక్ష్యాన్ని చేరుకున్నామని పేర్కొన్నారు.జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపిన ప్రతి కార్యకర్తకు ఆయన అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పార్టీ కార్యక్రమాలను మరింత విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### - రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖమంత్రి ఎన్ఎండి ఫరూక్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈరోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ వేదిక ద్వారా పలువురు తమ సమస్యలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకువచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మంత్రి ఫరూక్ స్వయంగా అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆయన తక్షణమే ఆయా సమస్యలకు సంబంధించిన శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం తరపున, తెలుగుదేశం పార్టీ తరపున నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## మహానంది దేవస్థానం ఆలయ ఉద్యోగ సస్పెన్షన్.



**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 03:**
మహానంది దేవస్థానంలో పని చేస్తున్న పర్మినెంట్ ఉద్యోగి జూనియర్ అసిస్టెంట్ ఒకరిని సస్పెండ్ చేసినట్లు ఆలయ వర్గాల బోగట్ట. ప్రమోషన్లు పొందకుండా గతంలో కూడా కొన్ని ఆరోపణలు రావడంతో నిలిచిపోయినట్టు సమాచారం. ఈ సస్పెండె వ్యవహారం తీవ్ర దుమారం రేపినట్లు తెలుస్తుంది. ఆ అధికారిని సస్పెండ్ చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని లేదంటే, కాదంటే ఆత్మహత్యాయత్నానికి కూడా వెనకాడ బొమని అనధికార వ్యక్తి ఒకరు తీవ్ర హెచ్చరికలు దేవస్థాన కార్యాలయం నందు జారీ చేసినట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇవి ఏమి పట్టించుకోని ఆలయ అధికారులు నిబంధనల మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలుస్తుంది. గత కొంతకాలం నుంచి కొంత వ్యవహారం నడుస్తున్న ఆలయ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. వ్యవహారం శృతిమించడంతో చర్యలు తీసుకున్నట్లు సమాచారం.

## విజయనగరంలో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు.



**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఏప్రిల్ 03:**
గత నాలుగు రోజులుగా ఆళ్ళగడ్డ మండలం, విజయనగరం గ్రామంలోని శ్రీ రామాలయం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలు శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో ఘనంగా ముగిశాయి. మూడురోజుల పాటు స్థానిక భజన మండలిచే భజనలు, ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ చే ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ధార్మిక వ్యాప్తి కోసం ఆలయం ఉన్న ఏ గ్రామంలోనైనా ముందుగా కోరుకున్న ప్రదేశాలలో తిరుమల తిరుపతి దేవస్థానముల సంపూర్ణ సహకారంతో ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నామని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భవనం వేణుగోపాల్ రెడ్డి, టి.శ్రీనివాస రెడ్డి, బి.సుబ్బారెడ్డి, ఎ. సుబ్బారెడ్డి, బి.వి.సుబ్బారెడ్డి, బి. శ్రీనివాసులు రెడ్డి, హార్మోనిష్ఠ నాగేంద్రమ్మ, భజన మండలి సభ్యులు రాజేశ్వరి, కృష్ణవేణి, కల్పన, శిరీష, ఈశ్వరమ్మ, వెంకటరత్నమ్మ, బి. కోటేశ్వరమ్మ, అనంతలక్ష్మి, శ్రావణి, మస్తానమ్మ, పుల్లమ్మ, ప్రసన్న, వెంకాయమ్మ, నవభారతి, బి. సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ భూములు టిడిపి కార్యాలయానికి కేటాయించడంపై భగ్గుమన్న వైసీపీ.

**-అధికార దాహానికి అడ్డూఅదుపు లేదా.?**
**- టీడీపీ భూదాహంపై వైసీపీ ఫైర్.**
**-రైతుల నోళ్లు కొట్టి పార్టీ ఆఫీసులు కడతారా?**
**- వైసీపీ నిలదీత.**
**-భగ్గుమన్న నంద్యాల వైసీపీ**
**: మార్కెట్ యార్డ్ భూముల్లో టీడీపీ ఆఫీసా.? మండిపడుతున్న నేతలు.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03:**
నంద్యాలలో రాజకీయ సెగ రాజుకుంది. రైతుల సంక్షేమం కోసం కేటాయించిన మార్కెట్ యార్డ్ భూములను టీడీపీ కార్యాలయానికి ధారాదత్తం చేయడాన్ని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష తీవ్రంగా ఖండించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భూదాహానికి తెరలేపిందని వారు విమర్శిస్తున్నారు. నంద్యాల నూనెపల్లెలోని వ్యవసాయ మార్కెట్ యార్డు భూముల కేటాయింపు ఇప్పుడు రాజకీయ దుమారం రేపుతోంది. కోట్లాది రూపాయల విలువైన 2 ఎకరాల భూమిని టీడీపీ కార్యాలయం కోసం కేటాయించడంపై వైఎస్సార్సీపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష టిడిపి ప్రభుత్వ తీరును ఎండగట్టారు.
ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ.. రైతుల కోసం ఉన్న మార్కెట్ యార్డ్ భూమిని టిడిపి పార్టీ కార్యాలయానికి ఇవ్వడం దారుణమన్నారు. ఎకరాకు కేవలం ఏడాదికి 1,000 రూపాయలకే లీజుకు ఇవ్వడం వెనుక మతలబు ఏంటని ప్రశ్నించారు. కోట్లాది రూపాయల విలువైన స్థలాన్ని 33 ఏళ్ల పాటు అప్పనంగా అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. "నంద్యాలలో టీడీపీ నేతల భూదాహం ఏ స్థాయికి చేరిందంటే.. రైతులకు దక్కాల్సిన మార్కెట్ యార్డ్ స్థలాన్ని కూడా వదలడం లేదు. నూనెపల్లె మార్కెట్ యార్డ్ పరిధిలోని 2 ఎకరాల స్థలాన్ని టీడీపీ ఆఫీసు కోసం కేటాయించడం రైతులను వంచించడమే అన్నారు. ఎకరాకు వెయ్యి రూపాయల లీజు అంటే అది ప్రభుత్వ ఆస్తిని దోచిపెట్టడం కాదా అని సూటిగా ప్రశ్నించారు.? దీనిపై మేము న్యాయపోరాటం చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఇలాంటి వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడంపై రైతులు కూడా ఆందోళన చెందుతున్నారని వారు పేర్కొన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి జీవోలు జారీ చేయడంపై వైఎస్సార్సీపీ పోరాటం ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. కూటమి సర్కార్‌పై శిల్పా ఫైర్ అయ్యారు. నంద్యాల అభివృద్ధిని గాలికొదిలేశారని విమర్శ చేశారు. శిల్పా కుటుంబంపై టీడీపీ నేతలు చేస్తున్న విమర్శలను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి తీవ్రంగా ఖండించారు. సేవా కార్యక్రమాలను అడ్డుకోవడం వల్ల నష్టపోయేది పేదలేనని ఆయన హెచ్చరించారు. రెండేళ్లు గడిచినా నంద్యాల అభివృద్ధి శూన్యమని, కేవలం సాకులు చెపుతూ కాలం గడుపుతున్నారని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. నంద్యాల టెక్కె మార్కెట్ యార్డు షాపింగ్ కాంప్లెక్స్ వ్యవహారంలో తమపై వస్తున్న విమర్శలను శిల్పా రవి రెడ్డి తిప్పికొట్టారు. శిథిలావస్థలో ఉన్న కాంప్లెక్స్ లను నిబంధనల మేరకే లీజుకు తీసుకున్నామని, వాటిని తామే మరమతులు చేసుకున్నామని స్పష్టం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి శిల్పా సహకార్ బ్యాంక్, మినరల్ వాటర్ ప్లాంట్లు, రైతు సమాఖ్య వంటి సేవా కార్యక్రమాలను ఆపాలని హుకుం జారీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాలు నిలిపివేస్తే శిల్పా కుటుంబానికి వచ్చే నష్టం ఏమీ లేదని.. నష్టపోయేది పేద ప్రజలే అని గుర్తుంచుకోవాలన్నారు. నంద్యాల జిల్లాగా మారిన తర్వాత కొత్తగా ఒక్క భవనాన్ని కూడా నిర్మించలేదని శిల్పా విమర్శించారు. నేటికీ కలెక్టరేట్ RARS భవనాల్లోనే కొనసాగుతోందని, వైసీపీ హయాంలో నిర్మించిన భవనాలే నేటికీ దిక్కని గుర్తు చేశారు. నందమూరి నగర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయలేదని, ఉర్దూ కళాశాల, టీటీడీ కళ్యాణ మండపం భవనాలు ప్రారంభానికి నోచుకోలేదని విమర్శించారు. బొగ్గులైన్ ప్రాంత ప్రజలకు ఇచ్చిన పట్టాలను రద్దు చేయడం అన్యాయమన్నారు. ఇక అమరావతి నిర్మాణంపై జగన్ మోహన్ రెడ్డి వ్యతిరేకం కాదని, కేవలం నిర్మాణ ఖర్చుపైనే తమ ప్రశ్న అని స్పష్టం చేశారు. చదరపు అడుగుకు 12 వేల రూపాయల వ్యయంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూనే.. వైసీపీ పథకాలకు పేర్లు మార్చి కూటమి ప్రభుత్వం కాలక్షేపం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చి, ప్రజల సంక్షేమంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

## సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన వసతులపై కలెక్టర్ దృష్టి

**ఎస్సీ, బీసీ హాస్టళ్ల పనితీరును మెరుగుపరచాలని ఆదేశం.**
**విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, సదుపాయాలు కల్పించాలి.**
**హాస్టళ్లలో పారిశుధ్యం, త్రాగునీరు, ఆహార నాణ్యతపై కఠిన పర్యవేక్షణ.**
**జీరో వేస్ట్ లక్ష్యంతో హాస్టళ్లలో వ్యర్థాల నిర్వహణ బలోపేతం.**
**సంక్షేమ వసతి గృహాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి.**
**హాస్టళ్లలో మెనూ అమలు, వసతులపై నిరంతర తనిఖీలు అవసరం.**
**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 03:**
జిల్లాలోని ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాల పనితీరును మరింత మెరుగుపరచి, విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించడంలో అధికారులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంక్షేమ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాలపై సంబంధిత సంక్షేమ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, బీసీ సంక్షేమ అధికారి జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సోషల్ వెల్ఫేర్ శాఖ పనితీరు తగిన స్థాయిలో ఉన్నప్పటికీ, బీసీ వెల్ఫేర్ శాఖ పనితీరు ఆశించిన స్థాయిలో లేదని పేర్కొన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందుతున్నదో లేదో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి హాస్టల్‌లో మెనూ వివరాలతో పెద్ద హోర్డింగ్‌లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సంక్షేమ అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, హాస్టళ్లలో నివసిస్తున్న పేద విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి, మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆహార నాణ్యత, వార్డెన్ల పనితీరు, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. జిల్లాలో నిర్వహించిన సమీక్షలో కొన్ని హాస్టళ్లు అత్యల్ప సానుకూలత సాధించగా, మరికొన్ని హాస్టళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు వెల్లడైందన్నారు. మంచి పనితీరు కనబరిచిన హాస్టళ్లను అభినందిస్తూ, తక్కువ పనితీరు కనబరిచిన హాస్టళ్ల వార్డెన్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, "జీరో వేస్ట్ ఇన్‌స్టిట్యూషన్స్" లక్ష్యంతో ప్రతి హాస్టల్ మరియు ప్రభుత్వ సంస్థలో వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. తడి చెత్తతో కంపోస్ట్ తయారీ, చెత్త వర్గీకరణ కోసం గ్రీన్, బ్లూ, రెడ్ బిన్‌ల ఏర్పాటు, పొడి చెత్త ద్వారా ఆదాయం సాధించడం వంటి చర్యలను తప్పనిసరిగా చేపట్టాలని తెలిపారు. హాస్టల్ ప్రాంగణాల్లో మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించి పచ్చదనాన్ని పెంచాలని సూచించారు. వసతి గృహాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని, త్రాగునీరు, పారిశుధ్యం, ఆహార నాణ్యత, వార్డెన్ అందుబాటు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. హాస్టళ్లలో ఆర్.ఓ ప్లాంట్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ సంక్షేమ వసతి గృహాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పిలుపునిచ్చారూ.

# రాజధానిని మార్చటం ఇక ఎవరి తరం కాదు.

**టిడిపి సీనియర్ నాయకుడు ఏవి సుబ్బారెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఏప్రిల్ 03:**
ఇకపై రాజధానిని మార్చటం ఎవరి తరం కాదని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, సీనియర్ టీడీపీ నాయకులు ఏవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని ఏవి ప్లాజా ఆవరణంలో స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు అమరావతి రాజధానిగా బిల్లు ఆమోదం పొందిన సంతోషంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏవీ సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న పార్లమెంటులో బిల్ ఆమోదం పొందినందుకు సంతోషం వ్యక్తం చేశారు.దాదాపు ఏడు సంవత్సరాలుగా మన రాష్ట్రనికి రాజధాని లేకుండా ఉండటం ఆవేదన కలిగించిందని అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, లోకేష్ బాబు చొరవతో రాజధానిగా అమరావతిని ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఎవరు మార్చలేని విధంగా పార్లమెంటులో బిల్లును ఆమోదం చేయించిన ముఖ్యమంత్రి కి ఉప ముఖ్యమంత్రికి మంత్రి లోకేష్ బాబుకు,ప్రధాని మోదీ కి, కేంద్ర హోమ్ మినిస్టర్ అమిత్ షా కి ఏవీ సుబ్బారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రానున్న రోజుల్లో ప్రభుత్వ కార్యక్రమాలలో బీజేపీ నాయకులను మరియు జనసేన పార్టీ నాయకులను కలుపుకొని వెళతానని ఏవి స్పష్టం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది సూర్య నారాయణరెడ్డి గారు, ది నంద్యాల కమ్యూనికేషన్ కేబుల్ ఛానల్ మేనేజర్ ధనుంజయ రెడ్డి, టిడిపి నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో ఏవీ అభిమానులు పాల్గొన్నారు.

EDITOR.PRINTED,PUBLISHED AND OWENED BY CHINNA MATHANGI SREENIVASULU AND PRINTED AT:JRD PUBLICATIONS, # 11-107, ABBAS NAGAR, DISTRICT- KURNOOL,ANDHRA PRADESH- 518002 AND PUBLUSHED FROM #24-100B, HARIJANAWADA, NANDYAL, ANDHRA PRADESH- 518501 RNI : APTEL/2023/89112, PHONE NO: 81211 33006, EMAIL ID : SREENIVAS.CM77@GMAIL.COM

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 4 ఏప్రిల్ 2026

## మండుటెండలో బస్సుల కోసం

# ప్రయాణికుల పడిగాపులు

### ... పొట్టి శ్రీరాములు సర్కిల్ వద్ద తీవ్ర ఇబ్బందులు

### ... నిలువ నీడ లేక భానుడి ప్రతాపానికి బలవుతున్న ప్రజలువెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి.

**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె ఏప్రిల్ 03:** బనగానపల్లె పట్టణంలోని పాత బస్టాండు సమీపంలో ఉన్న పొట్టి శ్రీరాములు సర్కిల్ వద్ద ప్రయాణికులు మండుటెండలో బస్సుల కోసం పడిగాపులు కాస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రతతో భానుడి ప్రతాపం ఎక్కువవుతున్న నేపథ్యంలో, బస్టాప్ వద్ద కనీస సౌకర్యాల లేమి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. ప్రత్యేకంగా మధ్యాహ్న సమయాల్లో బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు నిలువ నీడ లేక తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు ఎండలో నిలబడలేక అలసటకు గురవుతూ ఇబ్బందులు పడుతున్నారు.



ప్రస్తుతం పెళ్లిళ్లు, శుభాకార్యక్రమాల సీజన్ కావడంతో ప్రయాణికుల రద్దీ కూడా గణనీయంగా పెరిగింది. అయితే, ఇంతటి రద్దీ ఉన్నప్పటికీ బస్టాప్ వద్ద నీడ సౌకర్యం లేకపోవడం ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తోంది. స్థానికులు, ప్రయాణికులు పలుమార్లు అధికారులకు సమస్యను తెలియజేసినప్పటికీ ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం తాత్కాలికంగా షెల్టర్ లేదా షెడ్ ఏర్పాటు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరుతున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, బస్టాప్ వద్ద నిలువ నీడ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, వృద్ధులు విజ్ఞప్తి చేస్తున్నారు. మండుటెండలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రజా సమస్యలపై గొంతెత్తితే తట్టుకోలేరా?

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 03, ఆంధ్ర ప్రగతి**

రాజ్యసభలో ఆమ్‌ఆద్మీ పార్టీ ఉపనేతగా ఉన్న రాఘవ్ చడ్డాను ఆ పదవి నుంచి ఆప్ తొలగించడం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై ఆప్ ఎంపీ రాఘవ్ చడ్డా తాజాగా స్పందించారు. తానేం తప్పు చేశానంటూ పార్టీని బహిరంగంగా ప్రశ్నించారు. ఇలాంటి ప్రయత్నాలతో తన గళాన్ని అణచివేయగలరేమో గానీ.. తనను ఓడించలేరంటూ ఓ వీడియో సందేశం విడుదల చేశారు. పార్లమెంట్‌లో నాకు ఎప్పుడు మాట్లాడే అవకాశం లభించినా.. ప్రజా సమస్యలనే లేవనెత్తుతా. బహుశా నేను ప్రస్తావించే అంశాలను సభలో సాధారణంగా చర్చించరేమో. కానీ, ప్రజా సమస్యలను ఎత్తిచూపడం ఏమైనా నేరమా అని నిలదీశారు. నేనేమైనా తప్పు చేశానా? పార్లమెంట్‌లో నాకు మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని మా పార్టీ స్వయంగా రాజ్యసభ సెక్రటరీకి చెప్పింది. అందుకే ఈ రోజు నేను ఈ ప్రశ్నలు అడగాల్సి వచ్చింది. ఎయిర్‌పోర్టుల్లో ఆహార ధరలు, గిగ్ వర్కర్ల సమస్యలు, టోల్ ప్లాజా దోపిడీ, టెలికాం కంపెనీల రీఛార్జ్ విధానాల సమస్యలను లేవనెత్తితే.. అది ఆమ్‌ఆద్మీ పార్టీకే



ప్రయోజనం కదా అని అన్నారు. మొన్నటికి మొన్న వివిధ రకాల పన్నులుపై నిలదీశారు. దీనివల్ల పార్టీకి ఏం నష్టం జరుగుతోంది? ఎందుకు నన్ను మాట్లాడకుండా అడ్డుకుంటున్నారు? ఇలాంటి చర్యలతో నా గళాన్ని మీరు అణచివేయగలరు. కాని, ఇది నా ఓటమి కాదు. ప్రజలు నా పక్షాన ఉన్నారు. వారికోసం ఎంత దూరమైనా వెళ్తా. నేను నది లాంటి వాడిని. సమయం వచ్చినపుడు వరదలా విరుచుకుపడతా అని రాఘవ్ చడ్డా తన వీడియోలో పేర్కొన్నారు. రాజ్యసభలో ఆమ్‌ఆద్మీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా రాఘవ్ చడ్డాను తొలగించిన ఆప్.. ఆ హోదాలో మరో ఎంపీ అశోక్ మిత్తల్‌ను నియమించింది. ఆప్ నిర్వహిస్తున్న కార్యకలాపాలకు చడ్డా దూరంగా ఉంటుండటం, పార్టీ కార్యక్రమాలపై స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. రాఘవ్ చడ్డా భాజపాలో చేరనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తోన్న వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం తీవ్ర చర్చనీయాంశ మైంది.ఎంపి రాఘవ చద్దాని ఉపనాయకుడి పదవి నుంచి తొలగించాలని గురువారం రాజ్యసభ సచివాలయానికి ఆ పార్టీ లేఖ రాసింది. సభలో రాఘవ చద్దాని మాట్లాడనివ్వకూడదని కూడా ఆ లేఖలో ఆప్ పేర్కొంది. దీనిపై ఆప్ ఎంపి రాఘవ్‌చద్దా శుక్రవారం స్పందించారు. పార్లమెంటులో ప్రజా సమస్యలను లేవనెత్తడం నేరమా? నేను ఏదైనా తప్పు చేశానా? అని ఆప్‌ని ప్రశ్నించారు. ఈ మేరకు ఓ వీడియోను ఆయన శుక్రవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. నాకు ప్రజల మద్దతు ఉంది. నా మౌనాన్ని నా ఓటమిగా పొరపాటు పడకండి అని రాఘవ్ చద్దా వీడియోలో తెలిపారు.

# ఐఏఎస్ అధికారిణి కుమారుడికి డ్రగ్స్ పాజిటివ్...!

**హైదరాబాద్ ఏప్రిల్ 03, ఆంధ్ర ప్రగతి**

హైదరాబాద్‌లోని కొండాపూర్ క్వాక్ ఎరీనా పబ్‌లో డ్రగ్స్ కలకలం చెలరేగింది. 64 మందికి పరీక్షలు నిర్వహించగా ఆరుగురికి గంజాయి పాటిజివ్, ఇద్దరికి డ్రగ్స్ పాటిజివ్ వచ్చింది. పాజిటివ్ వచ్చిన ఎనిమిది మందిలో ఒకరు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మహిళా ఐఏఎస్ అధికారి కుమారుడు కూడా ఉన్నారని తెలుస్తోంది. పోలీసులు వీరిని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. క్వాక్ ఎరీనా పబ్ డ్రగ్ కేసులో పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.క్వాక్ ఎరీనా క్లబ్‌లో 'బ్లాక్ కాఫీ' పేరిట ఈవెంట్ జరిగింది.



ఈవెంట్‌లో దాదాపు 1,500 మంది పాల్గొన్నారు. ఈ సమయంలో అక్కడకు వచ్చిన ఈగల్ టీమ్ అధికారులు డ్రగ్ పరీక్షలు నిర్వహించారు. 'బ్లాక్ కాఫీ' ఈవెంట్ జరుగుతున్న చోటుకు వెళ్లి పరీక్షలు నిర్వహించగా ఎనిమిది మందికి పాజిటివ్ వచ్చింది.

**నటి హేమకు నెగిటివ్**


క్వాక్ ఎరీనా క్లబ్ పబ్ ఈవెంట్ లో ప్రముఖ సినీ నటి హేమ కూడా పాల్గొన్నారు. పరీక్షల్లో ఆమెకు నెగిటివ్ వచ్చింది. తనకు డ్రగ్ పరీక్షల్లో నెగిటివ్ వచ్చినట్లు నిర్ధారించిన కిట్‌ను ఆమె చూపిస్తూ వీడియో విడుదల చేశారు.

# మరో మూడు రోజులు పార్లమెంట్

### 16 నుంచి తిరిగి సమావేశాలు ప్రారంభం -మహిళా రిజర్వేషన్ ,ఎఫ్‌సిఆర్‌ఎ సవరణ బిల్లులపై చర్చ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 03, ఆంధ్ర ప్రగతి**

మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లు, ఎఫ్‌సిఆర్‌ఎ సవరణ బిల్లు వంటి ముఖ్యమైన బిల్లులను ఆమోదింపజేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలను పొడిగించేందుకు ప్రయత్నిస్తోంది. గురువారం బడ్జెట్ సమావేశాల రెండో దశ ముగిసిన తరువాత పార్లమెంట్ నిరవధికంగా వాయిదా పడుతుందని భావించారు. అయితే, సభా కార్యకలాపాలు ముగిసిన తరువాత, ఈ నెల 16న ఉదయం 11 గంటల వరకు సభ వాయిదా పడుతుందని అధికారిక ప్రకటన వెలువడింది. లోక్‌సభ, శాసనసభలలో సీట్లను పెంచేందుకు, మహిళా రిజర్వేషన్లను అమలు చేసేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదించేందుకే సమావేశాలను పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అదే సమయంలో విమర్శలు ఎదుర్కొంటున్న ఎఫ్‌సిఆర్‌ఎ సవరణ బిల్లును కూడా ఆమోదించితీరాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఎఫ్‌సిఆర్‌ఎ సవరణ బిల్లుపై పార్లమెంట్ లోపల, వెలుపల భారీ నిరసనలు వెల్లువెత్తిన సంగతి విదితమే. కేరళం శాసనసభ ఎన్నికల ముందు ఈ



బిల్లు ఆమోదం పొందితే బిజెపికి పెద్ద ఎదురుదెబ్బ తగులుతుందని కూడా కేంద్ర ప్రభుత్వం గ్రహించింది. కేరళలో ఎన్నికల తరువాత పార్లమెంట్ తిరిగి సమావేశమవుతుంది. ఈ పరిస్థితుల్లో, ప్రత్యేక సమావేశంలో ఎఫ్‌సిఆర్‌ఎ బిల్లును కూడా ఆమోదిస్తారన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మహిళా రిజర్వేషన్లను అమలు చేయడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణలను ఎలా అమలు చేయాలన్న ప్రతిపక్షాల ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఇంకా సమాధానం ఇవ్వలేదు. రాజ్యాంగ సవరణను ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపక్షాల మద్దతు కూడా అవసరం. అయితే, అఖిలపక్ష సమావేశం నిర్వహించడానికి గానీ, ప్రతిపక్షాల సందేహాలకు వివరణ ఇవ్వడానికి గానీ కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం తన సొంత ప్రయోజనాలకు అనుగుణంగా రిజర్వేషన్లను అమలు చేయడానికి ప్రయత్నిస్తోందన్న అనుమానం వ్యక్తమవుతోంది. లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య పెంపు, మహిళా రిజర్వేషన్ చట్టం సత్వర అమలు వంటి కీలక బిల్లుల కోసం మూడురోజుల పాటు సమావేశాలు కొనసాగే అవకాశాలున్నాయని, ఈ విషయాన్ని విపక్షాలకు ప్రభుత్వం తెలిపిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మహిళా రిజర్వేషన్ కోటా అమలు బిల్లుపై, జనగణనతో నియోజకవర్గాల పునర్విభజనకు ఉన్న లంకెను విడదీయడంపై విపక్షంతో ప్రభుత్వం లోపాయికారీ సంప్రదింపులు జరుపుతోందని తెలుస్తోంది. కేంద్ర సాయుధ పోలీసు దళాల (సీఏపీఎఫ్‌ల)కు ఒకే విధమైన ఉద్యోగ నిబంధనలు ఉండేందుకు ప్రతిపాదించిన బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. రాజ్యసభ ఆమోదించి పంపిన ఈ బిల్లును లోక్‌సభ కూడా మూజువాణి ఓటుతో ఆమోదించింది.

# అమరావతిపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

### జగన్ మానసిక పరిస్థితిపై ఆందోళన

### ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శలు



**విశాఖపట్నం, ఏప్రిల్ 03, ఆంధ్ర ప్రగతి**అమరావతిపై జగన్ మాట్లాడిన మాటలు చూస్తే ఆయన మానసిక పరిస్థితి ఎలా ఉందో అర్ధమవుతోందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. అమరావతిపై జగన్‌లా ఇన్ని ప్రకటనలు చేసిన వ్యక్తి ప్రపంచంలో మరెవరూ ఉండరంటూ ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేశారు. మతిస్థిమితలం లేని వ్యక్తిలా ఆయన మాటలు ఉన్నాయని అన్నారు. పరస్పర విరుద్ధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. పార్లమెంట్‌లో అమరావతి రాజధాని బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు . ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వివిధ సందర్భాల్లో రాజధాని గురించి మాట్లాడిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే విడుదల చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా అమరావతిని అంగీకరించారని.. గెలిచిన తర్వాత మూడు రాజధానులు అన్నారని గంటా శ్రీనివాస్ తెలిపారు. అమరావతి తీర్మానంపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశానికి కూడా హాజరు కాలేదన్నారు. పార్లమెంట్‌లో అమరావతికి వ్యతిరేకంగా ఉన్న ఏకైక పార్టీ వైసీపీ అని తెలిపారు. మొన్నటి వరకు ఉత్తరాంధ్ర అన్న జగన్.. ఇప్పుడు మావిగన్ అని అంటున్నారని అన్నారు. మాజీ సీఎంకు ఏ అంశంపైనా ఒక స్థిరమైన అభిప్రాయం లేదని ఎమ్మెల్యే విమర్శించారు. వైసీపీకి 151 సీట్ల నుంచి 11 సీట్లకు ప్రజలు తీర్పు ఇచ్చినా జగన్ మారడం లేదన్నారు ఎమ్మెల్యే. ఏప్రిల్ 15వ తేదీ లోపు గూగుల్ శంకుస్థాపన చేయొచ్చని వెల్లడించారు. అమరావతి కలల రాజధానిని సాధించుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం అమరావతి ప్రజలను ఎన్ని ఇబ్బందులు పెట్టిందో అంతా చూశారన్నారు. రాష్ట్రపతి ఆమోదంతో జగన్ రాజధాని అమరావతిని ఇంచు కూడా కదపలేరని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే అరవింద్ బాబుపై సిఎం సీరియస్

### పార్టీ కార్యాలయంలో చర్చించిన అధ్యక్షుడు పల్లా

**అమరావతి, ఏప్రిల్ 03, ఆంధ్ర ప్రగతి:** పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద బాబుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. పార్టీ పరువుకు భంగం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇటీవల తాను చెప్పిన వ్యక్తికి లీగల్ అడ్వైజర్ పోస్ట్ ఇవ్వలేదని అరవింద బాబు హల్ చల్ చేశారు. ఏకంగా పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ విషయం కాస్తా పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు దృష్టికి వెళ్లింది. ఎమ్మెల్యేతో మాట్లాడాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి అరవింద బాబును పల్లా శ్రీనివాసరావు పిలిపించారు. ఎస్పీ కార్యాలయంలో బైఠాయించడంపై వివరణ కోరారు. ఘటనపై టీడీపీ అధినేత చంద్రబాబు అసంతృప్తిగా ఉన్నారని.. ఇది ఎంతమాత్రం సహించరాని విషయమని అరవింద బాబుకు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. లీగల్ అడ్వైజర్ నియామకం జరగకపోతే పార్టీ జిల్లా అధ్యక్షుడు, రీజనల్ కోఆర్డినేటర్ లేదా తన దృష్టికి ఎందుకు తీసుకురాలేదని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. అంతేకాని ఇలా పార్టీ పరువుపోయేలా ప్రవర్తించడం ఏంటని నిలదీశారు. సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో బైఠాయించడం, పార్టీ పరువుకు భంగం కలిగించే ప్రయత్నాలను ఖండించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే పార్టీ తరఫున తీవ్ర చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని తేల్చిచెప్పారు. అయితే, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటానని ఎమ్మెల్యే అరవింద బాబు హామీ ఇచ్చారు.



# పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు

### మాజీమంత్రి పేర్ని నానిపై పోలీస్ కేసు




**మచిలీపట్నంఏప్రిల్ 03, ఆంధ్ర ప్రగతి):**

మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నానిపై చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. గురువారం మచిలీపట్నం కొబ్బరి తోటలో అక్రమ నిర్మాణాల కూల్చివేత ఘటన నేపథ్యంలో పోలీసులపై మాజీ మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేశారు. చిలకలపూడి సీఐ పరమేశ్వరరావును బాడీ షేమింగ్ చేస్తూ అవమానించారు. అంతేకాకుండా పోలీసులను బెదిరించారు. పోలీసుల పట్ల మాజీ మంత్రి వ్యవహరించిన తీరుపై కృష్ణా జిల్లా పోలీస్ అధికారుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలీస్ అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో పేర్ని నానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిన్న మచిలీపట్నం కొబ్బరితోటలో అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు కూల్చివేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై స్పందించిన పేర్ని నాని పోలీసులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎవ్వరినీ వదలమని, తమ ప్రభుత్వం వచ్చాక అంతు చూస్తామంటూ పోలీసులను ఉద్దేశించి పేర్ని నాని వ్యాఖ్యలు చేశారు.